
WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి   సంపుటి : 12   సంచిక : 333  బుధవారం 15 -4-2026   పేజీలు : 4   వెల : 5-00



## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

హైదరాబాద్,ఏప్రిల్14నవతరం
రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



ఖమ్మం,ఏప్రిల్14 :దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్14**నవతరం** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

# బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి





- దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్14**నవతరం**
:దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి
- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్14**నవతరం**
ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు.

## ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు**

**జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి**




అమరావతి,**నవతరం**
పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవదు

- మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి
- డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ



హైదరాబాద్,**నవతరం**
మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు.
లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయసాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటే షన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు
. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రా యపడ్డారు.

## జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

- షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి
- దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి
- ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



2లో

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్'
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



2 లో

## సంపాదకీయం



# యుద్ధోన్మాద మత్తు దిగితేనే. ...ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభం ముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హ్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హ్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హ్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది.

# జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి
ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,ఏప్రిల్14 జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం



పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి
అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

విజయవాడ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు




క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతషన్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు.

కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

చట్టసభల్లో వారి ఉనికి
చాటేందుకు అవకాశం
దేశ మహిళలకు లేఖలో ప్రధాని
మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్14 రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది.



దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి‘ అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# ఇద్దరు కొత్త బౌలర్ల హవా

ఓటమిలోనూ రాజస్థాన్ రికార్డు

హైదరాబాద్,ఏప్రిల్14 ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ వీక్షకులకు థ్రిల్ ఇచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి థ్రిల్ పొంది ఉండరు. కొత్త కుర్రాడుప్రఫుల్ హింగే తొలి బంతికి వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ఒక ఎత్తయితే...అదే ఓవర్‌లో మొత్తం మూడు వికెట్లు తీయడం మరో సంచలనంగా చూడాలి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ప్రఫుల్ హింగే (4 వికెట్లు), సకిబ్ హుస్సేన్ (4 వికెట్లు) అనే ఇద్దరు అరంగేట్రం పేసర్లు రాజస్థాన్ జైత్రయాత్రకు బ్రేకులు వేశారు. ఈ మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో మొదటి 5 వికెట్లు 20 పరుగుల లోపే కోల్పోయిన తర్వాత కూడా 150 పరుగుల మార్క్‌ను దాటిన తొలి జట్టుగా రాజస్థాన్ రికార్డు సృష్టించింది. సన్ రైజర్స్ నిర్దేశిరచిన 217 పరుగుల లక్ష్య ఛేదనలో 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి.. పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో గతంలో బెంగళూరు జట్టు పేరిట ఉన్న అత్యుల్ప స్కోర్ 49 పరుగుల రికార్డును బ్రేక్ చేస్తుందేమోనని అంతా భావించారు. అయితే ఆ చెత్త రికార్డు మూటగట్టు
కోకుండా జడేజా, ఫెరియెరా ప్రతిఘటించారు. వారిద్దరి పోరాటంతో రాజస్థాన్ 159 పరుగుల వరకు చేరుకోగలిందీ. ఈ లెక్కన రాయల్స్ ఓటమిలోనూ చరిత్ర సృష్టించింది. 20 పరుగుల లోపు ఐదు వికెట్లు కోల్పోయిన ఏ జట్టు 150 పరుగుల మార్కును ఇప్పటి వరకు అందుకోలేదు. ఘోరంగా ఓడినప్పటికీ రాజస్థాన్ 150 మార్క్‌ను అందుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఇషాన్ కిషన్ (91) మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. క్లాసెన్ (40) ఓ మోస్తరుగా రాణించగా.. ఆఖర్లో నితీశ్ కుమార్ రెడ్డి (28),సలీల్ అరోరా (24 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. అనంతరం 217 పరుగుల లక్ష్య ఛేదనలో హింగే, సకిబ్ ధాటికి రాజస్థాన్ రాయల్స్ విలవిల్లాడిపోయింది. ఆ జట్టు అతికష్టం మీద 19 ఓవర్లలో 159 పరుగులు చేసి ఆలౌటైంది. అయితే ఈ ఇద్దరు బౌలర్లు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించారు.

# దాహార్తి తీర్చే వేళ.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- అంబేద్కర్ ఆశయ సాధనలో ఊట్లపల్లి పంచాయతీ ముందడుగు
- అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో అందరికీ సమానంగా తాగునీరు
- నల్లా కనెక్షన్లకు మోటార్లు పెడితే కనెక్షన్ కట్, క్రిమినల్ కేసులు తప్పవు
- ప్రతి ఇంటికి 300 నుంచి 400 లీటర్ల నీటి సరఫరా, మొక్కలకు పోస్తే సహించేది లేదు
- నీటిని వృధా చేస్తే ఊరుకోం ఊట్లపల్లి పంచాయితీ గట్టి హెచ్చరిక
- ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా లక్ష్మీ కుమారి, సెక్రెటరీ రజిని కీలక నిర్ణయాల

నవతరం ప్రతినిధి: ఖమ్మం - భద్రాద్రి జిల్లా
ఏప్రిల్ 15, 2026
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన-ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మండలం, ఊట్లపల్లి పంచాయతీలో రెండో రోజు రోడ్డు భద్రత మరియు వేసవి నీటి యాజమాన్యంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల స్ఫూర్తితో, సమాజంలోని ప్రతి పౌరుడికి సమానంగా వనరులు అందాలనే లక్ష్యంతో పంచాయతీ పాలకవర్గం ప్రజలకు దిశానిర్దేశం చేసింది.


నీటి వృధాపై ఉక్కుపాదం.. మోటార్లు వేస్తే కనెక్షన్ కట్:



ఎండలు మండుతున్న వేళ, ప్రతి కుటుంబానికి తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఒక్కో ఇంటికి 300 నుంచి 400 లీటర్ల నీటిని సరఫరా చేస్తోంది. అయితే, ఈ నీటిని కేవలం మంచినీటి అవసరాలకు మరియు నిత్యకృత్యాలకు మాత్రమే ఉపయోగించాలని సర్పంచ్ లక్ష్మి కుమారి స్పష్టం చేశారు.
పంచాయతీ కనెక్షన్లకు ఎలక్ట్రిక్ మోటార్లు అమర్చి నీటిని లాగేస్తే ఇతరులకు అన్యాయం జరుగుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నీటిని పట్టుకున్న వెంటనే ట్యాపులను నిలిపివేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పాలకవర్గం తేల్చి చెప్పింది.
మొక్కలకు కాదు, మనుషుల దాహార్తికే ప్రాధాన్యతనిస్తూ, "నీరు ప్రాణాధారం దానిని దుర్వినియోగం చేయడం నేరం" అని సర్పంచ్ పేర్కొన్నారు. పంచాయతీ ద్వారా సరఫరా అయ్యే నీటిని మొక్కలకు పోయడం, బోరు బావులను నింపుకోవడం వంటి పనులు చేయరాదని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో క్రమశిక్షణ పాటించకపోతే పంచాయతీ నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో ప్రజా సంక్షేమం

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో ఊట్లపల్లి అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రభుత్వ నిబంధనలు పాటించడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి అని పంచాయతీ కార్యదర్శి రజిని పేర్కొన్నారు.






ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్కూల్ టీచర్లు, గ్రామ పెద్దలు, యువత మరియు పంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని, ఊట్లపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రతినబూనారు.



నీటి వినియోగంపై పంచాయతీ జారీ చేసిన ఈ హెచ్చరికలు ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అధికారులు తీసుకున్న ఈ కఠిన నిర్ణయం పట్ల సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గడపగడపకు ప్రజాసంకల్పయాత్ర








కుత్బుల్లాపూర్, నవతరం: గాజులరామారం డివిజన్ పరిధిలో బాలయ్య నగర్ లో మూడవ రోజు (మంగళవారం) భారతీయ జనతా పార్టీ తెలంగాణ మున్సిపల్ సేల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి సంకల్ప యాత్ర గడపగడపకు బిజెపి కార్యక్రమంలో" భాగంగా ప్రతి ఇంటినీ సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాము. ప్రజల ఆశీస్సులు, మోదీ పాలనపై వారి నమ్మకం అద్భుతం!" ఈ కార్యక్రమంలో జె.కె శేఖర్ యాదవ్, కంది శ్రీరాములు, యాదగిరి యాదవ్, సునీల్ పాటిల్,రాజు, రావుల పృథ్వి ,సాయినాథ్, మురళి ,భరత్ ,మంజునాథ్, రమేష్, సోమేశ్ గురుస్వామి, చిన్న మురళి, శ్రీనివాస్, యాదిరెడ్డి ,మహేందర్ రెడ్డి, అశోక్ కుమార్, అరవింద్, హరిగోవంద్,భరత్, గుడ్డు, సతీష్,రాకేష్,జితేంద్ర,నరేంద్ర, గంగయ్యాపంతులు,సునీల్,హీరాలాల్,రేఖ,గోకుల్ సింగ్, హనుమంత్, శైలు,గోపాల్, మోహన్,రామారావు, కార్తిక్ తదితర నాయకులు బాలయ్య నగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు.








# ముదిరాజ్ భవనం ఆత్మగౌరవానికి ప్రతీక

## కోకాపేట స్థలాన్ని సందర్శించిన ముదిరాజ్ ముఖ్య నాయకులు

హైదరాబాద్, నవతరం: కోకాపేటలో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని మంగళవారం నాడు ముదిరాజ్ ముఖ్య నాయకులు కలిసి సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సమాజ అభివృద్ధి దృష్ట్యా రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భవిష్యత్ నిర్మాణ పనులపై నాయకులు సమగ్రంగా చర్చించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ భవన్ నిర్మాణం కేవలం ఒక





భవనం మాత్రమే కాకుండా, ముదిరాజ్ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నిర్మాణానికి పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని, అవసరమైన అన్ని వనరులను సమకూర్చుతుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అగ్ర నాయకులు ఒక్కటిగా నిలవడం ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని, ఇది భవిష్యత్తులో సమాజానికి మరింత బలాన్ని అందిస్తుందని తెలిపారు. ముదిరాజ్ జాతి అభివృద్ధి అనే లక్ష్యంతో అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతున్నామని తెలియచేశారు. పండగ సాయన్న, కొరివి కృష్ణస్వామి, కానిస్టేబుల్ కృష్ణయ్యల వంటి మహనీయుల స్ఫూర్తితో ముదిరాజ్ సమాజ అభివృద్ధి కోసం అగ్ర నాయకులు




చేస్తున్న కృషికి ముదిరాజ్ సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. పార్టీలకు భిన్నమైనా, జాతి అభివృద్ధి కోసం ఒక్కటయ్యామని నిరూపించిన ఈ ఐక్యత మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

# అనుమతులు లేకుండా ముఖీం సోదరుడు అజీం నిర్మాణాలు

- **షోకాజ్ నోటీసులు.. స్పీకింగ్ ఆర్డర్లు పట్టించుకోకుండా నిర్మాణాలు**
- **హైడ్రా నోటీసులతో ఫ్లాట్లు కొనడానికి ముందుకు రాని వినియోగదారులు**
- **అమ్ముడుపోని ఫ్లాట్లలో తనవారినే అద్దెకు దించి అజీమ్ డ్రామాలు**
- **6 అంతస్తుల అపార్ట్మెంట్ లో కేవలం 20 ఫ్లాట్ లలో అద్దెకు.. మిగతావన్నీ ఖాళీ**
- **అద్దెకు ఉన్నవారిని కూడా ఖాళీ చేయాలని నోటీసులు**
- **వాళ్లని ఖాళీ చేయించేందుకు తగిన సమయం ఇచ్చిన హైడ్రా**
- **హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో సామాన్లు కిందకు దించిన తర్వాతే కూల్చివేత**

హైదరాబాద్, నవతరం: సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో కబ్జాదారులకు హైడ్రా కళ్లెం వేసిన విషయం విధితమే. న్యాయవాది ముసుగులో ఎం. ఎ. ముఖీం సాగిస్తున్న ఆక్రమణలకు హైడ్రా చెక్ పెట్టింది. దశాబ్దాలుగా ఇష్టారాజ్యాన్ని నడిపించిన ముఖీంతో పాటు ఆయన అనుచరగణానికి హైడ్రా శనివారం చెక్ పెట్టింది. దీంతో అ పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఊపిరి



HYDERABAD DISASTER RESPONSE & ASSET PROTECTION AGENCY
7th FLOOR, BUDHA BHAVAN, RANIGUNJ, SECUNDERABAD- 500003

No.1168 / COMM. /HYDRAA/2025 Date: 25.06.2025

SHOWCAUSE NOTICE

Sub: - HYDRAA –Issuance of Showcause notice to the plot owners of Unauthorized construction/ building on the Plot no.10-B, 10-C, 10-D, 10-E at Kistareddypet Village, Ameenpur Mandal, Sangareddy District, under the provisions of Telangana Municipalities Act 2019 - Reg.

Ref: 1. 1st Notice issued by the then Gram panchayat office vide No.A1/G.P.K/21/2023 Dt.11.04.2023.
2. 2nd Notice issued by the then Gram panchayat office vide No.A1/G.P.K/34/2023 Dt.24.04.2023.
3. 3rd Notice issued by the then Gram panchayat office vide no. G.P.K/02/2023 Dt.04.05.2023.

<<>>

It has come to the notice of this office that you have undertaken unauthorized construction of a multi-storey building (Ground + 5 Upper Floors) in Plot no.10-B, 10-C, 10-D, 10-E situated in Shree Ram Nagar Colony, Sy.No. 133 & 134, Kistareddypet Village, Ameenpur Mandal, without obtaining mandatory building permission from the competent Municipal Authority.

As per the records and verification made with the previous Gram Panchayat office records and current Municipal records, no valid building permit, sale deed copies, or official fee receipts have been found or matched with official registers. The construction is, therefore, unauthorized and in violation of Municipal laws and Building regulations in vogue.


You are hereby directed to showcase by a written statement in person or any agent duly authorized by you to appear before the undersigned within (7) days from the date of receipt of this notice, why the action should not be initiated against the unauthorized construction/building. Failing which necessary action will be initiated by removing the unauthorized structure as per the provisions of the Telangana Municipalities Act 2019.

Commissioner,
Hyderabad Disaster Response & Asset protection Agency,
Hyderabad.

To
Shri/Smt. M. A. Azeem /Owner/Builder
Plot.No........., Ph.No.
Kistareddypet (V), Ameenpur (M), Sangareddy District.

Received copy
(Md. Ahmed Azeem)
9849168786

పీల్చుకున్నారు. భయభ్రాంతులకు గురి చేసే ముఖీం పీడ విరుగుడైందని అక్కడ ఉన్న ఐలాపూర్ తండా, గ్రామ వాసులు సంబరాలు చేసుకుంటుంటే.. ఒకటి, రెండు సామాజిక మాధ్యమాలు(సోషల్ మీడియా) ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించడాన్ని హైడ్రా ఖండించింది. ముఖీం సోదరుడు ఎంఏ అజీం దుబాయ్‌లో నివాసం ఉంటున్నాడు. షోకాజ్ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్లు ఏమీ పట్టించుకోకుండా.. ఎం.ఎ. అజీం తన అనుచరగణంతో అనుమతులేవీ లేకుండా ప్రభుత్వ భూమిలో నిర్మించిన 6 అంతస్తుల భవన నిర్మాణ దశ నుంచి దానిని కూల్చివేత వరకూ జరిగిన పరిణామాలు ఇలా ఉన్నాయి.



HYDERABAD DISASTER RESPONSE & ASSET PROTECTION AGENCY
7th FLOOR, BUDHA BHAVAN, RANIGUNJ, SECUNDERABAD- 500003

No.1236/ COMM. /HYDRAA/2025 Date: 03 .07 .2025

SPEAKING ORDER

Sub: - HYDRAA –Unauthorized construction/building on the Plot no.10-B, 10-C, 10-D, 10-E at Kistareddypet Village, Ameenpur Mandal, Sangareddy District - Issuance of Speaking order - Reg.

Ref: 1. 1st Notice issued by the then Gram panchayat office vide No.A1/G.P.K/21/2023, dated: 11-04-2023.
2. 2nd Notice issued by the then Gram panchayat office vide No.A1/G.P.K/34/2023, dated: 24-04-2023.
3. 3rd Notice issued by the then Gram panchayat office vide no. G.P.K/02/2023, dated: 04-05-2023.
4. Showcause Notice Lr.No.1168/COMM/HYDRAA/2025, dt: 25-06-2025.
5. Reply from Md. Ahmed Azeem Inward No. 2924, dated: 30-06-2025.


<<>>

Vide reference cited 4th a Show Cause Notice issued by HYDRAA on 25-06-2025 to you under the relevant provisions of the Telangana Municipalities Act 2019, seeking an explanation regarding the above-mentioned unauthorized construction and directing you to furnish documentary evidence of lawful permissions obtained from the competent Municipal Authority.

You have submitted your reply to the showcause notice of HYDRAA underreference cited, stating that you are the absolute owner and in peaceful possession of (i) Plots bearing Nos. 15/6 (Part), 15/7 (Part), admeasuring 205.55 sq.yards, and (ii) Plots bearing Nos. 15/7(Part) and 15/8, admeasuring 419 sq.yards, both situated in Survey No. 133/EE of Kistareddypet Village, Ameenpur Mandal, Sangareddy District, together aggregating to 624.55 sq.yards, which were lawfully purchased through registered sale deeds. He also states that the Apartment on your land was constructed with valid building permission granted by the Ilapur Gram Panchayat and all property taxes were being paid.

You have further stated that the showcause notice under reply refers to entirely different plots, namely Plot Nos. 10-B, 10-C, 10-D, and 10-E. The said plots are distinct,

Contd(2)



- 2 -

separate and unrelated to the plots lawfully owned and possessed by you. And you have no connection whatsoever with the plots cited in the showcause notice.

You have also stated that your apartment standing on the plot is owned and possessed by you and was constructed pursuant to building permission granted by the Illapur Gram Panchayat vide Permit No. GPA/319/2020 dated 09.12.2022. The said construction was carried out strictly in accordance with the sanctioned plan.

You have also admitted in your reply that while the construction of the Apartment was in progress, certain officials of the local authority (then the Gram Panchayat) attempted to interfere with the lawful construction activities. If you have a valid permission for construction. Then why the officials were taking action?

You have also mentioned certain cases pending before the Hon'ble High Court vide W.P No. 1307 of 2023 Orders dated. 04.05.2023, W.P No.13355 of 2023 & batch Order dated. 11.05.2023. These orders of the Hon'ble High Court clearly protect the Apartment constructed by you in Survey No. 133/EE, and bar any interference or coercive action by local authorities without following due process.

However, as per the records and verification done with the previous Gram Panchayat office records and current Ameenpur Municipal records, no valid building permit, sale deed copies, or official fee receipts have been found. The construction is, therefore, deemed to be unauthorized and is in violation of Municipal laws and Building regulations in vogue. As such the unauthorized Apartment is liable for removal.

In view of the above circumstances, you are here by directed to remove the unauthorized structures within (15) days from the date of receipt of this order failing which further action shall be taken up as deemed fit under the Provisions of Telangana Municipalities Act 2019 and the expenses thereon will be recovered from you as per the law.

Commissioner,
Hyderabad Disaster Response & Asset protection Agency,
Hyderabad.


Received copy
(Md. Ahmed Azeem)

To
Md.Ahmed Azeem S/o M.A. Shareef
H.No.1-1, Ailapur Village, Kistareddypet post,
Ameenpur Mandal & Municipality, Sangareddy District.
Cell No. 9849168786

# హై కోర్ట్ పేరుతో ఫేక్ నోటీసులు

- ఎంతకైనా తెగిస్తున్న కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు
- ఏకంగా హైకోర్టు పేరిటే ఫేక్ నోటీసులపై హైడ్రా ఆగ్రహం
- సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన హైడ్రా

హైదరాబాద్, నవతరం: కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు ఎంతటికైనా తెగిస్తున్నారు. ఏకంగా హై కోర్టు పేరిట ఫేక్ నోటీసులు సృష్టించేస్తున్నారు. ఈ ఫేక్ నోటీసుల పట్ల హైడ్రా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆక్రమణలు తొలగింపు విషయంలో తాజాగా హైడ్రా చేపట్టిన ఆపరేషన్ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హై కోర్టుకు హాజరవ్వాలంటూ హై కోర్టు పేరిట ఫేక్



'HIGH COURT FOR THE STATE OF TELANGANA: HYDERABAD'

NOTICE

To:
1. Shri A. Revanth Reddy
Chief Minister, State of Telangana.
2. Shri A.V. Ranganath, IPS
Commissioner, HYDRAA, Hyderabad.

Sir,

This is an URGENT JUDICIAL NOTICE from the Hon'ble High Court for the State of Telangana that you are both required to immediately appear in person before the Bench of the Hon'ble Chief Justice of this Court.

This notice is issued in connection with allegations regarding recent actions and decisions concerning HYDRAA and demolition activities. The Court directs that detailed information on all properties demolished under the authority of HYDRAA, with a specific focus on claims of lack of due process and illegal deprivations, must be submitted to the Chief Justice's office forthwith.



By Order,
Dated: April 12, 2026

S. Parthasarathy
Signature
(S. Parthasarathy)
Advocate-Judge
Bench of Chief Justice

HIGH COURT FOR THE STATE OF TELANGANA
JUDICIAL
HYDERABAD

సమన్లనుప్రచారం చేయడాన్ని హైడ్రా తీవ్రంగా ఖండించింది. ఆ నోటీస్ ఫేక్ అంటూ హైడ్రా ప్రకటించింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ పేరుతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని పేర్కొంది. హైకోర్టు పేరుతో ఫేక్ నోటీస్ పై సైబర్ క్రైమ్ పోలీసులకు హైడ్రా ఫిర్యాదు చేసింది. హైడ్రా ఫిర్యాదుపై సైబర్ పోలీసులు విచారణ చేపట్టారు.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు మనం ఇచ్చే గౌరవం

**- పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు**



పలాస, నవతరం: లౌకిక రాజ్యాంగ పరిరక్షణే బాబాసాహెబ్ అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన గౌరవం అని పలాస– కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక కాశీబుగ్గ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం ఫెడరలిజం, లౌకిక తత్వం సాధనకు మనమంతా పాటుపడాలని గిరిబాబు కోరారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన కమిటీ సారథిగా గొప్ప రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. దేశంలో కుల వ్యవస్థకు ప్రధాన కారణమైన మనువాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టారని అన్నారు. భారతదేశ మత రాజ్యాంగంగా మారకూడదని, ఈ దేశంలో హిందూ ముస్లిం క్రైస్తవ బుద్ధిజం జైన పారశీక తదితర మతస్థులు సోదర భావంతో మెలగాలని, లౌకిక దేశంగా ఉండాలని అంబేద్కర్ కలలు కన్నారని అన్నారు. అంబేద్కర్ ఒక మతానికో, కులానికో చెందిన వ్యక్తి కాదని, ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మేధావి, మహనీయుడనిఅన్నారు. బాల్యం నుండే కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పట్టుదలతో ముందుకు సాగిన యోధుడని అన్నారు. లండన్ యూనివర్సిటీలో ఎక్కువ కాలం గడిపి ఎక్కువ పుస్తకాలు చదివిన ఒకరిద్దరలో అంబేద్కర్ ఒకరన్నారు. అంబేద్కర్ ఆలోచనలే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. మంత్రివర్గ విస్తరణ నుంచి క్షేత్రస్థాయిలో వివిధ పదవులు నియామకంలో మహిళలతోపాటు, బడుగు, బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారని బల్ల గిరిబాబు గుర్తు చేశారు. నేటి యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మీసాల సురేష్ బాబు, వేణు, వల్లభ వైకుంఠరావు, మరడ భాస్కర్ రెడ్డి, బడగల మధు, పలువురు వైసిపి కార్యకర్తలు, దళిత సంఘ నేతలు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు..

ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ం

## మహిళా బిల్లు, డి లిమిటేషన్‌పై 16న చర్చ

న్యూఢిల్లీ,ఏప్రిల్14 దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న వీటిని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారమిస్తూ... దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని సమాచారం. లోక్‌సభలో దీనికి సంబంధించిన బిల్లు ఆమోదం పొందాక కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి, సీట్ల పెంపు ప్రక్రియను పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలుచేసే దిశగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత

నంద్యాల,ఏప్రిల్14 శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com